పాలమూరు ఉచిత విద్యుత్‌కు..

కోడ్ ఎఫెక్ట్



- ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో పథకం అమలు నిలిపివేత
- జీరో బిల్లుల స్థానంలో మళ్లీ ఒరిజినల్ బిల్లుల అందజేత
- ఏప్రిల్ 4 వరకు కోడ్.. అంతలోనే పార్లమెంట్‌కూ షెడ్యూల్
- మూడు నెలల వరకు ఉమ్మడి పాలమూరులో పథకం లేనట్లే..
- ఇప్పుడు బిల్లు చెల్లిస్తే రీఫండ్ చేయాలంటున్న వినియోగదారులు

మహబూబ్‌నగర్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తన ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ పథకం ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలకు మూడు నెలల వరకు అందే అవకాశం లేదు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా పరిధిలో స్థానిక సంస్థలకు సంబంధించిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ ఫిబ్రవరి 26న విడుదల అయ్యింది. ఆ తర్వాత రోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గృహజ్యోతి పథకాన్ని సచివాలయంలో ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ప్రారంభం కావడంతో ఉమ్మడి పాలమూరు ప్రజలకు కూడా అమలవుతుందని అంతా భావించారు. అధికార యంత్రాంగం కూడా అదే విధంగా ఏర్పాట్లు చేసింది. కానీ, ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా కొత్తగా ప్రారంభించిన పథకాలు అమలు చేయకూడదనే నిబంధన ఉండటంతో ఈ పథకం తాత్కాలికంగా ఉమ్మడి పాలమూరు జిల్లా పరిధిలో నిలిచిపోనుంది. వాస్తవానికి శుక్రవారం విద్యుత్ అధికారుల ఆదేశాలతో ఉమ్మడి పాలమూరు పరిధిలో జీరో బిల్లులు ఇవ్వడం ప్రారంభం కాగా మధ్యాహ్నం వరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో జీరో బిల్లులు ఇవ్వడాన్ని నిలిపివేశారు. శనివారం నుంచి జీరో బిల్లులు ఇచ్చిన ఇళ్లకే మళ్లీ జనరల్ బిల్లులు ఇస్తున్నట్లు అధికారులు చెప్పారు. జనరల్ బిల్లులు ఇస్తే ఆ మొత్తాన్ని వినియోగదారుడు విద్యుత్ శాఖకు చెల్లించాల్సి ఉంటుంది. కోడ్ అమల్లో ఉన్నందున ఇది చెల్లించాల్సిన అవసరం వినియోగదారులకు ఏర్పడింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఏప్రిల్ 4 వరకు ఉమ్మడి జిల్లా పరిధిలో అమల్లో ఉండనుంది. అంతలోనే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ కూడా విడుదలయ్యే అవకాశం ఉండటంతో ఆ కోడ్ కూడా అమల్లోకి వస్తుంది. ప్రస్తుతం ఫిబ్రవరి వినియోగానికి సంబంధించి జీరో బిల్లులు ఇస్తుండగా ఈ బిల్లును ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే మార్చి, ఏప్రిల్ బిల్లులను కూడా చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మే చివరి వారంలో కోడ్ ముగిస్తే జూన్‌లో మే బిల్లుకు జీరో బిల్లును ప్రభుత్వం జారీ చేయవచ్చు. అయితే జూన్ నెలలో మండల, జిల్లా పరిషత్ ప్రదేశిక నియోజకర్గాల గడువు ముగుస్తుంది. ఆలోపే ఈ ఎన్నికలను కూడా మే నెలలో నిర్వహించాల్సి ఉంది. 2019లో కూడా మే నెలలో ఎన్నికలు నిర్వహించి ఎంపీపీ, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎన్నికలను జూన్ నెలలో నిర్వహించారు. వీటిని కొంత పొడిగించుకునే వెసులుబాటు ఉంటుంది. అలాగే ఇప్పటికే గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీ కాలం ముగిసి ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్ర పరిధిలో ఉండటంతో పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చు. కానీ, పార్లమెంట్ ఎన్నికలు ముగిసే వరకు మాత్రం కచ్చితంగా ఇబ్బందులు తలెత్తుతాయి. సబ్సిడీ సిలిండర్ పథకానికి కూడా ఇబ్బందులు పెద్దగా ఉండకపోవచ్చు. ఈ పథకం ప్రారంభంలో పూర్తి మొత్తం వినియోగదారులు చెల్లించిన తర్వాతనే ఆ సబ్సిడీ సొమ్మును తిరిగి ప్రభుత్వం డీబీటీ పద్ధతిలో చెల్లించాలని మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ నేపథ్యంలో కోడ్ అమల్లో ఉన్నప్పుడు ఆ సొమ్ము లబ్ధిదారుల ఖాతాల్లో వేయకుండా మూడు నెలలు గడిచిన తర్వాత సొమ్ము వేస్తే సరిపోతుంది. కానీ, ఉచిత విద్యుత్ మాత్రం కచ్చితంగా బిల్లులను వినియోగదారుడు చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ చెల్లించకుండా మూడు నెలల తర్వాత జీరో బిల్లులు ఇవ్వొచ్చని ఆదేశాలు ఇచ్చినా అది కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లాలో జీరో బిల్లులకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాలి. కోడ్ నేపథ్యంలో కచ్చితంగా బిల్లులు చెల్లించాల్సి ఉండగా ఇప్పుడు చెల్లించిన డబ్బులను కోడ్ ముగిసిన తర్వాత రీఫండ్ చేయాలని వినియోగదారులు కోరుతున్నారు. అయితే అది సాధ్యమేనా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. విద్యుత్ వినియోగదారులకు సంబంధించి ఎలాంటి బ్యాంకు అకౌంట్లు లేదా డీబీటీ పద్ధతిలో రీఫండ్ చేయడానికి అవకాశం ఉండదు. బిల్లులు వచ్చినప్పుడు వినియోగదారులు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా వాటిని చెల్లిస్తారు కాబట్టి వినియోగదారుల బ్యాంకు వివరాలు వారికి శాఖలో అందుబాటులో ఉండవు. ఇప్పుడు ఇచ్చే జీరో బిల్లుల ఆధారంగానే ఉచిత విద్యుత్ పథకానికి అర్హులను గుర్తిస్తారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు ఈ పథకంపై ప్రభుత్వం లేదా అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఆయా జిల్లాల విద్యుత్ అధికారులకు మాత్రం ఉన్నతాధికారుల నుంచి జనరల్ బిల్లులు ఇచ్చి వాటిని వసూలు చేయాలని ఆదేశాలు వచ్చాయని తెలుస్తోంది. తదుపరి ఆదేశాలు ఏం వస్తే అవే పాటిస్తామని స్థానిక అధికారులు చెబుతున్నారు.

200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులు..

జిల్లా పేరు	వినియోగదారుల సంఖ్య
మహబూబ్‌నగర్	232186
నారాయణపేట	100000
జోగుళాంబ గద్వాల	118252
వనపర్తి	121341
నాగర్‌కర్నూలు	134561







సీఎంను కలిసిన మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్

ఆరున మహబూబ్‌నగర్‌కు..

సీఎం రేవంత్‌రెడ్డి రాక

- ఎంవీఎస్ కళాశాల మైదానంలో ప్రజాదీవెన సభ
- ముఖ్యమంత్రిని కలిసిన జిల్లా ఎమ్మెల్యేలు

మహబూబ్‌నగర్, మార్చి 2: మహబూబ్‌నగర్‌లో ఈనెల ఆరో తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాదీవెన సభను నిర్వహించనున్నారు. ఈ సభతోనే రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల ప్రచార శంఖారావం పూరించనున్నారు. ఆరున సాయంత్రం నాలుగు గంటలకు ఎంవీఎస్ కళాశాల మైదానంలో సభను ఏర్పాటు చేయనున్నారు. సభకు మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల నుంచి జన సమీకరణ చేయనున్నారు. సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డి పార్లమెంట్ పరిధిలో న్యాయ యాత్రను చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ యాత్ర సోమవారం నుంచి మహబూబ్‌నగర్ అసెంబ్లీ పరిధిలో ప్రారంభం కానుంది. ఆరున యాత్ర ముగియనుంది. ముగింపు సందర్భంగా సభను ఏర్పాటు చేసి, ముఖ్యమంత్రి రేవంత్‌ను ఆహ్వానిస్తున్నారు. అందులో భాగంగానే వంశీచంద్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, ఈర్లపల్లి శంకర్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ సీఎంను కలిసి సభ నిర్వహణపై చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ముఖ్యమంత్రి తొలిసారిగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి వస్తున్నందున కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని సభను నిర్వహిస్తోంది. ఎంపీ ఎన్నికలతోపాటు స్థానిక సంస్థలు, ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున నాయకులు ఇక్కడి నుంచే ప్రజాదీవెన సభను ప్రారంభిస్తున్నారు. స్థానిక సంస్థలు, పార్లమెంట్ ఎన్నికలపై సీఎం జిల్లా నాయకులతో చర్చించినట్లు తెలిసింది.

సీఎంను కలిసిన కొత్వాల్

స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియామకం అయిన ఒబేదుల్లా కొత్వాల్ శనివారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కొత్వాల్‌ను అభినందించారు.

నేడు పల్స్ పోలియో

- ఐదేళ్లలోపు పిల్లల గుర్తింపు
- మిగిలిన వారికి రేపు ఇంటింటికి తిరిగి పంపిణీ



నారాయణపేటలో నిర్వహించిన పల్స్ పోలియో ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సౌభాగ్యలక్ష్మి

మహబూబ్‌నగర్(వైద్య విభాగం)/నారాయణపేట/గద్వాల న్యూ టౌన్, మార్చి 2: పోలియో వ్యాధి మన దేశంలో లేనప్పటికీ పక్క దేశాల్లో ఉన్నందున ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఏటా పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపడుతోంది. అందులో భాగంగానే ఆదివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలియో చుక్కలు వేయనున్నారు. ఐదేళ్ల లోపు పిల్లలకు వేసే రెండు చుక్కల మందుతో నిండు జీవితాన్ని ఇవ్వవచ్చు. పోలియో చుక్కలు వేసేందుకు మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. జిల్లా వ్యాప్తంగా 1,94,227 ఇండ్లల్లో మొత్తం 1,10,136 మంది ఐదేళ్లలోపు పిల్లలు ఉన్నట్లు గుర్తించారు. వారందరికీ ఆదివారం పోలియో బూత్‌లలో చుక్కల మందు వేయనున్నారు. అందుకోసం 676 బూత్‌లను ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు 2,824 మంది వైద్య ఆరోగ్య సిబ్బందిని, మరో 628 మంది వలంటీర్లను నియమించారు. ఆయా బూత్‌లలో మొదటి రోజు చుక్కల మందు వేసుకోని పిల్లలకు మరుసటి రోజు ఇంటింటికీ తిరిగి చుక్కలు వేస్తారు. నారాయణపేట జిల్లాలో 1,34,569 నివాసాలకు గాను 59,036 మంది ఐదేళ్ల లోపు చిన్నారులను గుర్తించారు. వారికి చుక్కలు వేసేందుకు 409 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 13 ప్రత్యేక బృందాలు, 12 సంచార బృందాలు జన సంచార ప్రాంతాలతో పాటు బస్టాండ్, చెక్ పోస్టుల దగ్గర చుక్కలు వేయనున్నారు. కార్యక్రమాన్ని 46 మంది సూపర్ వైజర్లు పర్యవేక్షించనున్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 70,514 మంది ఐదేళ్లలోపు చిన్నారులు ఉన్నట్లు గుర్తించారు. వనపర్తి జిల్లాలో 34,456 మంది ఐదేళ్లలోపు చిన్నారులను గుర్తించగా, వారికి చుక్కలు వేసేందుకు 339 బృందాలను ఏర్పాటు చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 89,439 మంది ఐదేళ్లలోపు చిన్నారులు ఉన్నారు. వీరికి చుక్కల మందు వేయడానికి 613 పోలియో బూత్‌లలో 2,620 మంది వ్యాక్సినేటర్లను అందుబాటులో ఉండనున్నారు.

కేంద్ర ప్రసాదం ఇంకెప్పుడు?

- అలంపూర్ ఆలయాల వద్ద పూర్తి కాని ప్రసాద్ స్కీం పథకం పనులు
- అభివృద్ధి పనుల కోసం రెండేళ్ల కిందట రూ.36.73 కోట్లు మంజూరు
- ఇప్పటికి రూ.20 కోట్ల పనులు పూర్తి
- బ్రిడ్జి లేకుండానే ఫెసిలిటీ సెంటర్ పూర్తి
- ఆదిలోనే ఆగిపోయిన బస్టాండ్ నిర్మాణం



ప్రసాద్ పథకంలో భాగంగా తుంగభద్ర నదితీరం వద్ద నిర్మించిన ఫెసిలిటీ సెంటర్

అలంపూర్ చౌరస్తా, మార్చి 2: కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ పథకం కింద జోగుళాంబ గద్వాల జిల్లాలోని జోగుళాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయాల వద్ద చేపట్టిన పనులు నేటికీ పూర్తి కావడం లేదు. దేశంలోని ప్రముఖ, అతి పురాతనమైన ఆలయాలకు పునర్వైభవం తెచ్చేందుకు రెండేళ్ల కిందట కేంద్రం ప్రసాద్ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. అందులో భాగంగా రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠం, దక్షిణ కాశీగా పేరొందిన అలంపూర్ ఆలయాలను కూడా పథకం కింద ఎంపిక చేశారు. ఆలయాలను వెలుగులోకి తెస్తూ, అన్ని హంగులతో భక్తులకు అత్యాధునిక సౌకర్యాల కల్పన, ఆహ్లాదాన్ని పంచే నిర్మాణాలు, భద్రతా ప్రమాణాలు, ఆవాస సత్రాలు, రవాణా తదితర అభివృద్ధి పనులను ఈ పథకం కింద చేపట్టాల్సి ఉంది.

పూర్తయిన పనులు..

ప్రసాద్ పథకం కింద ఏడాదిన్నర క్రితం అలంపూర్ పట్టణంలోని తుంగభద్ర నదితీరంలో పనులు మొదలు పెట్టారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలన్నింటినీ ఒకేచోట కల్పించేలా ఫిలిం గ్రీన్ ఫెసిలిటీ సెంటర్ పేరుతో భారీ భవనం నిర్మించారు. నేరుగా అక్కడికే బస్సు సౌకర్యం ఉండేలా రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ భవనంలో విశాంత్రి భవనాలు, అన్నదాన సత్రం, కిచెన్, ఫుడ్ కోర్ట్, 14 దుకాణాలతో షాపింగ్ కాంప్లెక్స్, 400 మంది కూర్చునేలా కల్యాణ మండపం, మల్టీ మీడియా గ్యాలరీ, రిసెప్షన్ కౌంటర్, టికెట్ కౌంటర్, గ్రీనరీ గార్డెన్, 400 మంది కూర్చుని వీక్షించేలా కల్చరల్ ప్రోగ్రాం స్టేజీ(ఓపెన్ థియేటర్) నిర్మించారు. పబ్లిక్ టాయిలెట్స్, దివ్యాంగుల టాయిలెట్స్ నిర్మాణంతో పాటు పట్టణంలో వివిధ చోట్ల ఏడు హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు.

పెండింగ్ పనులు ఇవీ..

రెండేళ్ల క్రితం పనులు ప్రారంభించినా నేటికి పూర్తి కాలేదు. భక్తులకు గదులు, ఫుడ్ కోర్టు, టికెట్ కౌంటర్ తదితర నిర్మాణాలు ఫెసిలిటీ సెంటర్‌లో నిర్మించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు ఈ సెంటర్‌కు చేరుకోవాలంటే పాపనాశిని చౌరస్తా వద్ద తుంగభద్ర నదిలో కలిసే భారీవంక మీదుగా బ్రిడ్జి నిర్మించాల్సి ఉంది. ఈ పథకంలో భాగంగా వంక నుంచి సీసీ రోడ్డు వేశారు. కానీ.. వంకపై బ్రిడ్జి నిర్మించాలంటే రాష్ట్ర నుంచి నిధులు మంజూరు కావాల్సి ఉంది. ఇదే చౌరస్తాలో అత్యాధునిక హంగులతో నిర్మించ తలపెట్టిన బస్టాండ్ నిర్మాణం పిల్లర్ల వద్దే ఆగింది. నదిలో బోటింగ్‌కు అవసరమైన స్పీడ్ బోట్లు రాలేదు. నదిసమీపంలో విద్యుత్ దీపాలు, గ్రీనరీ, సంగమేశ్వర ఆలయం వద్ద పలు అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంది. బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయం ఎదుట ప్రస్తుత పార్కింగ్ స్థలానికి ప్రహరీని నిర్మించాలి. భక్తులు దుస్తులు మార్చుకునే గదులు, టాయిలెట్స్, ఫెసిలిటీ సెంటర్ భవనంపై సౌండ్ సౌకర్యం, లైట్‌షో నిర్మాణాలు, భవనంలో ఇంకా విద్యుత్ సౌకర్యం, కిటికీలకు గ్రిల్స్ బిగింపు, పెయింటింగ్ వేయడం, ధర్వాజల ఏర్పాటుతో పాటు ఆలయాల సముదాయాలలో ఇంకా అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంది.



పిల్లర్ల వద్దే ఆగిన బస్టాండ్ నిర్మాణం

బ్రిడ్జి నిర్మాణం కోసం ఎమ్మెల్సీని కలిశాం

ఫెసిలిటీ సెంటర్‌కు భక్తులకు చేరుకునేందుకు వంకపై బ్రిడ్జి అవసరం. అందుకోసం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని కలిసి, నిధులు మంజూరు చేయాలని కోరాం. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లి వంకపై బ్రిడ్జి నిర్మాణం చేపడతాం. బస్టాండ్, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయం ఎదుట పార్కింగ్ స్థలానికి ప్రహరీ తదితర పనులు త్వరలోనే పూర్తి చేస్తాం.

- ధన్‌రాజు, టూరిజం శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

అన్ని ఆలయాలకు కనెక్టివిటీ పెంచాలి

ప్రసాద్ పథకంలో భాగంగా బాలబ్రహ్మేశ్వర ఆలయం పక్కన ఉన్న నవబ్రహ్మ ఆలయాలకు భక్తులు చేరుకునేలా రహదారి, పాత్‌వేలు నిర్మించాలి. మొదట ఈ పథకం కింద రూ.80 కోట్లకు ప్రతిపాదనలు పంపితే కేవలం రూ.36 కోట్లే మంజూరు అయ్యాయి. కనీసం రూ.60 కోట్లు మంజూరు అయ్యి ఉంటే.. నవబ్రహ ఆలయాలతో పాటు సూర్యనారాయణస్వామి ఆలయం, యోగా నరసింహస్వామి ఆలయాలు కుడా అభివృద్ధి అయ్యేవి.

- లొంక వెంకటరమణారెడ్డి, ఆలయాల మాజీ ధర్మకర్త

నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా భరత్



నాగర్‌కర్నూల్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ లోకసభ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ ఎంపీ పోతుగంటి రాములు తనయుడు పోతుగంటి భరత్‌ప్రసాద్ పోటీ చేయనున్నారు. బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలు, రెండు సార్లు తన కుమారుడికి జడ్పీ ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యే అవకాశాలున్నప్పటికీ పార్టీ అధిష్ఠానం పట్టించుకోలేదనే ఆవేదన పోతుగంటి రాములులో ఉంది. ఈ నేపథ్యాన్ని అనేకసార్లు పార్టీ అంతర్గత, బహిరంగ సమావేశాల్లో సైతం ఆయన వెలిబుచ్చారు. అయితే రాష్ట్ర శాసన సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ లేదా బీజేపీలో చేరాలని ఆఫర్లు వచ్చినప్పటికీ ఆయన భారతీయ జనతా పార్టీని ఎంచుకున్నారు. ఈ క్రమంలోనే ఆయన తనయుడు, కల్వకుర్తి జడ్పీటీసీ భరత్‌ప్రసాద్‌ను నాగర్‌కర్నూల్ ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా ప్రకటిస్తూ బీజేపీ అధినాయకత్వం శనివారం నిర్ణయం తీసుకుంది.

యూనిఫామ్ కుట్టే బాధ్యత

మహిళా సంఘాలకే..

- స్వశక్తి మహిళలకు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం
- వనపర్తి జిల్లాలో కుట్టు వచ్చే 867 మంది గుర్తింపు
- ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న అధికారులు

వనపర్తి రూరల్, మార్చి 2: ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అందించే యూనిఫాంలను కుట్టే పనిని మహిళా స్వయం సహాయక బృందాలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తద్వారా మహిళలకు ఉపాధి కల్పించి, ఆర్థికంగా బలోపేతం చేయాలని భావిస్తుంది. అందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖను ప్రభుత్వం ఆదేశించింది. దీంతో వనపర్తి జిల్లాకు చెందిన సంబంధిత అధికారులు ప్రతిపాదనలతో పాటు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. జిల్లాలో మండల సమాఖ్యలు 14 ఉండగా, గ్రామ సంఘాలు 343, స్వయం సహాయక సంఘాలు 7,307 ఉన్నాయి. అన్ని సంఘాల్లో కలిపి 77,733 మంది సభ్యులు ఉన్నారు. ఆయా సంఘాల్లో యూనిఫాం కుట్టేందుకు ఆసక్తి గల మహిళలను గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు గుర్తించే పనిలో పడ్డారు. ఇప్పటికే సెర్ప్ సీఈవో కూడా తమ సిబ్బందికి టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్లస్టర్ల వారీగా ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. కుట్టు మిషన్ ఉండి దుస్తులు కుట్టడం వచ్చిన వారితో పాటు, పని నేర్చుకుని కుట్టేందుకు ఆసక్తి గల మహిళలు వివరాలు నమోదు చేసుకుంటున్నారు. జిల్లాలో ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలలతో పాటు గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు 518 పాఠశాలల్లో 80 వేలకుపైగా విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి యూనిఫామ్స్ కుట్టించి, అందించాలని ప్రభుత్వ లక్ష్యం విధించింది. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా దుస్తులు కుట్టేందుకు ఆసక్తి ఉన్న 867 మందిని గుర్తించారు.

ప్రభుత్వం నుంచి ఆదేశం రాగానే కుట్టు పని ప్రారంభిస్తాం

ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వశక్తి మహిళల్లో దుస్తులు కుట్టేందుకు ఆసక్తిగల వారిని 867 మందిని గుర్తించాం. వారిని యూనిఫాంలు కుట్టేందుకు సన్నద్ధం చేస్తున్నాం. అయితే వారికి కుట్టడం మాత్రమే వచ్చు. కటింగ్ రాదు. దీంతో వారికి విద్యాశాఖ సౌజన్యంతో కటింగ్ మాస్టర్‌ను ఏర్పాటు చేస్తాం. వస్త్రం తెప్పించి ప్రభుత్వం ఆదేశాలు రాగానే కుట్టుపని ప్రారంభిస్తాం.

- డీఆర్‌డీవో ఉమాదేవి, వనపర్తి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ANDHRA JYOTHI CLASSIFIEDS
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

PROPERTY FOR SALE
★ Independent House East Facing 184 yds for Sale At Jadcharla.
Contact : 9886154400
AJH-01603

VEHICLE FOR SALE
On as is where is in condition Parked at our M/s. K.RAM REDDY PARKING #Beside Tirumala Wines, Pedda Amberpet, Hayathnagar, Hyderabad-501506. Yard for Sale. 1) AL-BADA BOST-BS-6, Model: 2022, TS06UD9003, 2) AL-PARTNER-BS-6 Model: 2022 TS06UD9601 Cont : 9959454812 For M/s. INDUSIND BANK LTD., Mahabubnagar.
AJJ:

ANDHRA JYOTHI CLASSIFIEDS
3+1 Scheme
200/- రూ॥
9985411175
9550413644
ఆంధ్రజ్యోతి

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.
మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259
నాగర్‌కర్నూల్ : 9985410905
కల్వకుర్తి : 9985403252
వనపర్తి : 9985403242
గద్వాల : 9985403238
నారాయణపేట : 9985411463
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9985411365

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4K Laser Projection & Dolby Atmos Sound
లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్


అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్
సాయిరంగ ఎ/సి - మియాపూర్ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
వైజయంతి ఎ/సి - నాచారం | ముకుంద్ - మేడ్చల్

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | BR హైటెక్ - మాదాపూర్
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ | విజేత 70 ఎ/సి - బోరబండ
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
శివశక్తి 70 ఎ/సి - కాప్రా | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట
శ్రీదేవి 70 - చిలకలగూడ | శ్రీకృష్ణ 70ఎంఎం - ఆలియాబాద్
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | శివరంజని 70ఎంఎం - ఇస్మాపూర్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | లక్ష్మీ కళా 70 ఎ/సి - అల్వాల్
మహాలక్ష్మి 70 - కొత్తపేట | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
లక్ష్మీ 70 ఎ/సి - కర్మన్‌ఘాట్
GLOBAL CINEMAS LLP

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల




మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659



AMB CINEMAS GACHHIBOWLI, 4:15 p.m.
SUJANA FORUM PRISTAGE MALL - KPHB, 11:00 p.m. |
CENTRAL MALL - PANJAGUTTA, 4:20 p.m. |
GVK ONE - BANJARA HILLS, 1:50 p.m. |
SATTVA NECKLACE MALL - KAVADIGUDA, 6:40 p.m. |
GSM MALL - MIYAPUR, 4:50 p.m. |
MANTRA MALL - ATTAPUR, 1:50 p.m.

ఘనంగా మునిరంగస్వామి శకటోత్సవం



మునిరంగస్వామి దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న ఎడ్లబండ్లు, వాహనాలు

భూత్పూర్, మార్చి 2 : మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మునిసిపాలిటీ పరిధిలోని 44వ జాతీయ రహదారి పక్కన వెలిసిన చింతల మునిరంగస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం శకటోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయం చుట్టూ వాహనాలు, కాడెద్దుల బండ్లను ప్రదక్షిణ చేస్తూ ఆయా గ్రామాల నుంచి భక్తులు, మహిళలు జాతరలో గోవిందనామాలు చేశారు. అదేవిధంగా స్థానిక ఒగ్గు కళాకారుల విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రతీయేటా జరిగే ఈ జాతరకు మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ బస్వరాజుగౌడ్, మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు మురళీధర్‌గౌడ్, వార్డు కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం నాటమ్మ, యువకులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధం

లింగాల, మార్చి 2 : విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధమైన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం కోమటికుంట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పోకల శ్రీనివాసులుతో పాటు, కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి గ్రామంలో జరిగిన ఓ నాటక ప్రదర్శనకు వెళ్లారు. ప్రమాదవశాత్తు గుడిసెలో మంటలు చెలరేగి వంట సామగ్రి, తిండి గింజలు, దుస్తులు పూర్తిగా కాలిపోయాయి. గుడిసె దగ్ధంతో దాదాపు రూ.రెండు లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగింది. విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఎమ్మెల్యే వంశీకృష్ణ సూచన మేరకు రూ.5వేలు నగదుతో పాటు, బియ్యం, దుస్తులు అందించారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల




B M CREATIONS RELEASE

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
8.00,11.15,2.30,6.00,9.30
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి- కూకట్‌పల్లి
7.30,11.30,2.45,6.30,9.45

SUPER HIT నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | BR హైటెక్ - మాదాపూర్
రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - అబిడ్స్ | రంగ 70ఎంఎం - జీడిమెట్ల | వర్తక 70 ఎ/సి - అల్వాల్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
కుమార్ 70ఎంఎం ఎ/సి - కాచిగూడ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | వైజయంతి 70 ఎ/సి - నాచారం | లక్ష్మీ 70 ఎ/సి - శంషాబాద్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ | ముకుంద్ 70 - మేడ్చల్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

చట్టాలను గ్రామాలకు విస్తరించాలి

▸ ప్రిన్సిపల్ జిల్లా ప్రధాన న్యాయాధికారి బి.పాపిరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జిల్లా ప్రధాన న్యాయాధికారి బి.పాపిరెడ్డి

పాలమూరు, మార్చి 2 : చట్టాలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడంలో ప్యారా లీగల్ వలంటరీలు కీలక పాత్ర పోషించాలని ప్రిన్సిపల్ జిల్లా ప్రధాన న్యాయాధికారి బి.పాపిరెడ్డి అన్నారు. జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు పారా లీగల్ వలంటరీలకు నిర్వహించిన రెండురోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్యారాలీగల్ వలంటరీలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం శిక్షణ పొందిన ప్యారా లీగల్ వలంటరీలతో కలిసి ఫొటో దిగారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయాధికారి సంధ్యారాణి, ఫ్యామిలీ కోర్టు న్యాయాధికారి చంద్రకళ, మొబైల్‌కోర్టు న్యాయాధికారి చైతన్య, ఎక్సైజ్ కోర్టు న్యాయాధికారి హరికుమార్, నాలుగవ అదనపు జేఎఫ్‌సీయం న్యాయాధికారి భావన తదితరులు పాల్గొన్నారు.

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

భూత్పూర్, మార్చి 2 : భార్య కాపురానికి రాలేదని తీవ్ర మనస్థాపానికి గురైన భర్త ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం కొత్తమొల్గర గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బుడగజంగం రాము(30) ఖిల్లాఘణపురం మండలంలోని శాఖాపూర్ గ్రామానికి చెందిన అనితతో తొమ్మిది సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడు రాము, అతని భార్య అనిత ఇద్దరు కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నారు. సజావుగా సాగుతున్న వీరి సంసార జీవితంలో కొద్దినెలల నుంచి గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో మూడురోజుల క్రితం భార్య అనిత భర్త రాముతో గొడవ పడి శాఖాపూర్‌కు వెళ్లిపోయింది. ఇక భార్య అనిత కాపురానికి కలత చెందిన రాము తీవ్ర మనస్థాపానికి గురై శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి దేవన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సందిగ్ధంలో పాఠశాల ప్రారంభోత్సవం

▸ ఇబ్బందులు ఎదుర్కొంటున్న జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు
▸ త్వరగా ప్రారంభించాలంటున్న తల్లిదండ్రులు
▸ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో వాయిదా పడిన ప్రారంభం
▸ రానున్న పదవ తరగతి పరీక్ష కేంద్రం నిర్వహణ ఎక్కడ..?



తాడూరు మండలంలోని సిర్సవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం

తాడూరు, మార్చి 2 : మండలంలోని సిర్సవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన ప్రారంభోత్సవం వివాదాస్పదం కావడంతో పాటు అనేక మలుపులు తిరుగుతోంది. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి చదువుకున్న పాఠశాల కావడంతో దత్తత తీసుకుని శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాన్ని కూల్చివేసి అదే స్థానంలో ఎంజేఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నూతన భవనాన్ని నిర్మించారు. ఇక్కడి వరకు అంతా సజావుగా జరిగినప్పటికీ విద్యాశాఖ అధికారులు పాఠశాల ప్రారంభోత్సవానికి సంబంధించి గతనెల 18వ తేదీని ఖరారు చేశారు. దీంతో పాఠశాల ప్రారంభోత్సవానికి సంబంధించి ప్రస్తుత ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిల మధ్య ప్రొటోకాల్ వివాదం నెలకొంది. దీంతో మర్రి జనార్దన్‌రెడ్డి ప్రారంభించిన పాఠశాల భవనాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు అదేరోజు సాయంత్రం రద్దు చేశారు. తదుపరి ప్రారంభోత్సవ తేదీని ప్రకటిస్తామంటూ మీడియా సమావేశంలో చెప్పిన ప్రకారంగానే గతనెల 28వ తేదీన ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంతలోనే ఎమ్మెల్సీ, స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికల కోడ్ నగారా మోగడంతో ఆ ప్రారంభోత్సవం కాస్త వాయిదా పడింది. దీంతో గత రెండు సంవత్సరాలుగా ఇరుకు గదుల్లో పాఠ్యాంశాలను బోధిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామం వెలుపల ఉన్న ప్రాథమిక పాఠశాలలో రెండు సంవత్సరాలుగా తరగతి గదులు కొనసాగుతుండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పాఠశాల నిర్మాణం పూర్తయి దాదాపు ఆరు నెలలు కావస్తున్నా పాఠశాలను ప్రారంభోత్సవం చేయకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖకు చెందిన ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలను త్వరగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇదిలా ఉండగా మరికొద్ది రోజుల్లో (ఈనెల 18వ తేదీన) పదవ తరగతి వార్షిక పరీక్షలు కొనసాగనున్నాయి. అయితే ప్రస్తుతం సిర్సవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రం కొనసాగనున్న నేపథ్యంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు చేపడుతారో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఏదేమైనా పాఠశాలను త్వరగా ప్రారంభోత్సవం చేసి విద్యార్థులకు అందించనట్లయితే కొద్దిరోజుల్లో మరో ఎన్నికల నగారా మోగనుంది. ఇలా అయితే ఈ సంవత్సరం కూడా పాఠశాల ప్రారంభోత్సవం కష్టమేనని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాలను త్వరగా ప్రారంభించాలి..



నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని విద్యాశాఖ అధికారులు త్వరగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలి. గత రెండు సంవత్సరాలుగా తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ప్రస్తుతం తరగతి గదులు కొనసాగుతున్న పాఠశాల వద్ద తాగునీటి వసతి, మూత్రశాలలు, మైదానం వంటివి లేక ఇబ్బందులు పడ్డాం. తమ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు పాఠశాల భవనాన్ని త్వరగా ప్రారంభించాలి.

\- గిరిబాబు, విద్యార్థి తండ్రి

బాలికపై అత్యాచార యత్నం

▸ ప్రతిఘటించిన బాలిక
▸ పరారైన యువకుడు

నాగర్‌కర్నూల్ క్రైం, మార్చి 2 : బాలికపై ఓ యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడగా ఆమె ప్రతిఘటించింది. ఈ ఘటన నాగర్‌కర్నూల్ మండలంలోని ఓ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న బాలిక పరీక్షలు ఉండడంతో ఇంట్లో చదువుకుంటోంది. తల్లిదండ్రులు కూలీ పని కోసం వెళ్లగా ఒంటరిగా ఉన్న బాలికను గుర్తించిన యువకుడు ఇంట్లోకి వెళ్లి మాయమాటలు మాట్లాడుకుంటూ ఆమెపై అత్యాచారయత్నానికి ప్రయత్నించాడు. దీంతో బాలిక ప్రతిఘటించి కేకలు వేసింది. చుట్టుపక్కల వారు వచ్చేసరికి యువకుడు అక్కడి నుంచి పరారయ్యాడు. విషయాన్ని బాలిక తల్లిదండ్రులతో మొర పెట్టుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తల్లిదండ్రులు నాగర్‌కర్నూల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా శనివారం యువకుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వృద్ధుడి అదృశ్యం



యాదగిరి (ఫైల్)

హన్వాడ, మార్చి 2 : మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో ఓ వృద్ధుడు అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పట్నం యాదగిరి(60) ఈనెల ఒకటో తేదీన హన్వాడ గ్రామంలో తన కూతురు ఇంటి దావత్ కోసం వచ్చాడు. అదేరోజు మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన యాదగిరి కన్పించకుండా పోయాడు. వృద్ధుడికి మతిస్థిమితం సరిగ్గా లేదని, శనివారం అతని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కేసరి సముద్రంలో పడి ఒకరి గల్లంతు



యాకూబ్ (ఫైల్)

నాగర్‌కర్నూల్ క్రైం, మార్చి 2 : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రంలో పడి ఓ వృద్ధుడు గల్లంతయ్యాడు. ఎస్సై గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రానికి చెందిన ఎండీ.యాకుబ్(60) శుక్రవారం సాయంత్రం కాలకృత్యాల కోసం కేసరి సముద్రానికి వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులు అతని జాడ కోసం వెతికారు. ఆచూకీ కానరాకపోవడంతో తమకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బైక్‌లు ఢీకొని.. ముగ్గురికి తీవ్ర గాయాలు

బిజినేపల్లి, మార్చి 2 : ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొని ముగ్గురు తీవ్ర గాయాలైన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల కేంద్రంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వట్టెం గ్రామానికి చెందిన నరసింహ, మణెమ్మలు బిజినేపల్లి నుంచి స్వంత గ్రామం వట్టెంకు బైక్‌పై వెళ్తున్నారు. అదే గ్రామానికి చెందిన శివ అనే వ్యక్తి వట్టెం నుంచి బిజినేపల్లికి వస్తున్నాడు. స్థానిక భారత్ పెట్రోల్‌బంక్ సమీపంలోని పోచమ్మ గుడి వద్ద రెండు బైక్‌లు బలంగా ఢీకొన్నాయి. దీంతో బైక్‌లపై ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో చుట్టుపక్కల వారు గమనించి వెంటనే 108కు సమాచారం ఇచ్చారు. సిబ్బంది నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు ఈఎంటీ శివశంకర్, పైలెట్ వెంకటయ్యలు తెలిపారు. ఘటనపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

ఎద్దులబండిని ఢీకొట్టిన లారీ

▸ జాతరకు వెళుతున్న ఆరుగురికి తీవ్ర గాయాలు

మహబూబ్‌నగర్, మార్చి 2 : ఎద్దులబండిపై జాతరకు వెళ్లిన ఓ కుటుంబానికి విషాదమే మిగిలింది. మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్ గ్రామానికి చెందిన కుటుంబం ఎంతో ఉత్సాహంగా శనివారం తెల్లవారుజామున ఎద్దులబండిపై మన్యంకొండ జాతరకు బయలుదేరింది. ఎద్దులబండి జాతరకు కిలోమీటర్ దూరంలో కోటకదిర స్టేజీ వద్ద వెళుతుండగా దేవరకద్ర నుంచి మహబూబ్‌నగర్ వైపు వెళుతున్న లారీ వెనకనుంచి ఎద్దులబండిని ఢీకొట్టింది. ప్రమాదంలో ఎద్దులతో పాటు, బండిపై ఉన్న వెంకటమ్మ, లక్ష్మి, ప్రనీత, మంజుల, మంజుల ఏడాది కూతురుతో పాటు, రవీందర్ అనే వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జనరల్ ఆసుపత్రికి తరలించారు. రవీందర్ తండ్రి మాసన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ట్యాంకులో పడి వాటర్‌మన్ మృతి



కమ్మరి సుధాకర్(ఫైల్)

పెద్దకొత్తపల్లి, మార్చి 2 : వాటర్ ట్యాంకులో ప్రమాదవశాత్తు వాటర్‌మన్ పడి మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం దేవునితిర్మలాపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవునితిర్మలాపూర్ గ్రామంలో వాటర్ ట్యాంకు నుంచి ఇంటింటికి నల్లాల ద్వారా నీటిని సరఫరా చేసే వాటర్‌మన్ కమ్మరి సుధాకర్(49) రోజు వారీగా శనివారం ఉదయం ట్యాంకులో నీళ్ల పోయడానికి వాటర్‌ట్యాంకు పైకి ఎక్కాడు. ట్యాంకులో నీటిని చూస్తుండగా ప్రమాదవశాత్తున జారి నీటిలో పడి మృతి చెందాడు. ఘటన చూసిన తోటి పంచాయతీ కార్మికులు కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. ఈ విషయంపై మృతుడి భార్య నారాయణమ్మ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శవ పరీక్ష నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. నారాయణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

కార్మికుడి కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

ప్రమాదవశాత్తు వాటర్‌ట్యాంకులో పడి మృతి చెందిన వాటర్‌మన్ సుధాకర్ కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఈశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన గ్రామ పంచాయతీ స్పెషల్ అధికారి లక్ష్మణ్‌నాయక్‌తో మాట్లాడి దహన సంస్కారాల కోసం రూ.10 వేల నగదును ఇప్పించారు. సర్పంచ్ వి.సత్యం, సీపీఐ మండల కార్యదర్శి బి.శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, పంచాయతీ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.మల్లేష్, బాలస్వామి, నాయకులు ఉన్నారు.

వాసవీ క్లబ్ సేవలకు అంతర్జాతీయ గుర్తింపు

▸ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్



పేదలకు దుస్తులు, బియ్యం పంపిణీ చేస్తున్న రవిచంద్రన్, జూలూరి రమేష్‌బాబు

కల్వకుర్తి, మార్చి 2 : వాసవీ క్లబ్‌ల సామాజిక సేవా కార్యక్రమాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు రవిచంద్రన్, సీనియర్ ఉపాధ్యక్షుడు జూలూరి రమేష్‌బాబు తెలిపారు. రాష్ట్రపతి సైతం సేవలను కొనియాడారని వారు పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని వాసవీ క్లబ్‌ను శనివారం వారు సందర్శించి క్లబ్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవిచంద్రన్, జూలూరి రమేష్‌బాబులు మాట్లాడుతూ వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతపరుస్తామని పేర్కొన్నారు. అనంతరం పలువురు పేదలకు దుస్తులు, బియ్యం పంపిణీ చేశారు. వాసవీక్లబ్ నాయకులు హరికృష్ణ, కలిమిచెర్ల రమేష్, జూలూరి సత్యం, చిగుళ్లపల్లి శ్రీధర్, లింగం, కృష్ణయ్య, శోభన్‌బాబు, శివ, రాఘవేందర్, పీఎస్ఎన్ గుప్తా, నామ ఆనంద్‌కుమార్, మురళి, పరమేశ్, రామనాథం, అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి అశోక్, సభ్యులు పాల్గొన్నారు.

కంసానిపల్లిలో ఎక్సైజ్ దాడులు

▸ ముగ్గురిపై కేసు నమోదు

ఉప్పునుంతల, మార్చి 2 : నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం కంసానిపల్లి గ్రామంలో శనివారం తెలకపల్లి ఎక్సైజ్ శాఖ దాడులు నిర్వహించింది. ఎక్సైజ్ శాఖ సీఐ రమణయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో దాడులు నిర్వహించగా, మూడావత్ మోహన్ వద్ద 540 కేజీల నల్లబెల్లం, వంద కేజీల పటికను స్వాధీనం చేసుకున్నామన్నారు. అదేవిధంగా, గుట్టమీదితండాలో కోమిటి వద్ద ఐదు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి ఉప్పునుంతల మండలానికి బెల్లం సరఫరా చేస్తున్న దేవదారికుంటతండాకు చెందిన శివ కారును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వివరించారు. మోహన్, శివ, కొమిటిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ కృష్ణారెడ్డి, ఎస్సై బాలరాజు, సిబ్బంది సంతోష్, నాగార్జున, కృష్ణారెడ్డి తదితరులున్నారు.

అడ్డాకుల ఫౌల్ట్రీ కంపెనీపై చర్యలు తీసుకోవాలి

▸ మానవ హక్కుల కమిషన్‌కు బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ ఫిర్యాదు

అడ్డాకుల, మార్చి 2 : మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకులకు సమీపంలో ఉన్న వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామ శివారులో గల సర్వేనెంబరు 22/1లో 1.25 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన అడ్డాకుల ఫౌల్ట్రీ కంపెనీపై చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ శనివారం హైదరాబాద్‌లో మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలతో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి కబ్జాకు పాల్పడ్డారని నిర్ధారించి నోటీసులు కూడా జారీ చేశారని, అదేవిధంగా శంకర సముద్రం రిజర్వాయర్ నుంచి రోజుకు 10లక్షల లీటర్ల చొప్పున వాడుకుంటున్న కంపెనీకి 2023 సెప్టెంబరు 25 నాటికి నీటి తరలింపు అగ్రిమెంట్ ముగిసిందని, ప్రజలకు నీటి ఇబ్బందులు ఉన్నా కంపెనీ ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని విమర్శించారు. కంపెనీ వ్యర్థ పదార్థాలతో నీరు కలుషితం అవుతోందని, వెంటనే కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాసైన్యం పార్టీ అధ్యక్షుడు రాజ్‌కుమార్, రాజు, ప్రసాద్‌నాయుడు, రాంచంద్రయ్య తదితరులున్నారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్ల వినూత్న బోధన



వినూత్న బోధన చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీరు

జడ్చర్ల, మార్చి 2 : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని బాదేపల్లి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు శనివారం డా.బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-4 వలంటీర్లు క్రమశిక్షణతో కూడిన బోధనను బోధించారు. ప్రిన్సిపాల్ అప్పియా చిన్నమ్మ మాట్లాడుతూ విద్యార్థులే తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులుగా బోధించడంతో వారిలో ఆత్మవిశ్వాసం, ధైర్యం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మాధవి, ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, ఉపాధ్యాయులు, వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

అడవిలో అస్వస్థతకు గురైన శివస్వామి

▸ కాపాడిన 108 సిబ్బంది



చికిత్స పొందుతున్న శివస్వామి

మన్ననూర్, మార్చి 2 : పాదయాత్రన శ్రీశైలం వెళుతున్న శివస్వామి అడవిలో అస్వస్థతకు గురవగా సమాచారం అందుకున్న 108 సిబ్బంది మన్ననూరు పీహెచ్‌సీకి తరలించి చికిత్స చేయించారు. వివరాల్లోకి వెళితే.. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రకు చెందిన 20 మంది శివస్వాములు శనివారం ఉదయం మన్ననూరు నుంచి అటవీ మార్గంలో వటవర్లపల్లి వైపు పాదయాత్ర చేస్తున్నారు. శివస్వాముల్లో ఒకరైన ఆర్.శ్రీనివాస్ నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం కొల్లంపెంట అభయారణ్య ప్రాంతంలో బేదులై, వాంతులు చేసుకున్నాడు. తీవ్ర అస్వస్థతకు గురైన శ్రీనివాస్ అడవిలోనే పడుకున్నాడు. శివస్వామి ఒకరు శ్రీనివాస్ వద్దనున్న సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా చెంచుల సహాయంతో బేస్ క్యాంపు వాచర్లకు మొబైల్ ద్వారా సమాచారం అందించాడు. వెంటనే 108 సిబ్బంది శివ, వెంకటేష్‌లు అంబులెన్సులో కొల్లంపెంటకు చేరుకొని శివస్వామికి అంబులెన్సులోనే ప్రాథమిక వైద్యం అందిస్తూ మన్ననూరు పీహెచ్‌సీకి తరలించారు. మన్ననూరు పీహెచ్‌సీలో ఆరోగ్య సిబ్బంది సెలైన్ బాటిళ్లు ఎక్కించడంతో స్వామి పరిస్థితి అదుపులోకి వచ్చింది. శ్రీనివాస్‌ను కాపాడిన 108 సిబ్బందికి సహచర స్వాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత, కేసు నమోదు



మన్నెవాగు నుంచి ఇసుకను తరలిస్తూ పట్టుబడిన ట్రాక్టర్లు

చిన్నచింతకుంట, మార్చి 2 : మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం గోప్యానాయక్ తండాలోని మన్నెవాగు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గోప్యానాయక్ తండాకు చెందిన పాత్లావత్ శంకర్‌నాయక్, పల్లమర్రికి చెందిన తెలుగు జనార్ధన్ అలియాస్ రాజు అనే వ్యక్తులు శనివారం మన్నెవాగు నుంచి ట్రాక్టర్లలో అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఉప్పునుంతలలో...


ఉప్పునుంతల : నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం మొల్గర గ్రామ సమీపంలోని దుందుభి వాగు నుంచి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై లెనిన్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మొల్గర నుంచి మర్రిపల్లికి శనివారం అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. వాహన డ్రైవర్లు పుట్ట రాజు, పోతుల రాజులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వేపూర్ శివారులో టిప్పర్ పట్టివేత

హన్వాడ : మహబూబ్‌నగర్ జిల్లా కోయిల్‌కొండ మండలం సూరారం వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. తమకందిన సమాచారం మేరకు శనివారం తెల్లవారుజామున వేపూర్ గ్రామ శివారు నుంచి ఇసుకతో వెళుతున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై వివరించారు.







కనుల పండువగా ఎల్లమ్మ రథోత్సవం



పోలేపల్లి ఎల్లమ్మ రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

కోస్గి రూరల్, మార్చి 2 : పోలేపల్లి ఎల్లమ్మ తల్లీ రథోత్సవం కనుల పండుగగా సాగింది. ఈ సందర్భంగా శనివారం అమ్మవారి ఆలయం చుట్టూ రథాన్ని అట్టహాసంగా ఐదు ప్రదక్షిణలు నిర్వహించారు. బాజా భజంత్రీలతో రథోత్సవం సాగుతుంటే భక్తులు దీవించమ్మా ఎల్లమ్మ అంటూ జయజయ ధ్వానాలతో రథం ముందు నీరుపోస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. రథోత్సవం ముగిసిన తరువాత రథాన్ని అలంకరించిన పూల కోసం భక్తులు పోటీపడ్డారు. ఈ క్రమంలో ఎటాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

జాతరలో పోలీసుల వసూళ్ల పండగ..

పోలేపల్లి జాతర పోలీసులకు పండుగైంది. నిత్యం ఇలా జాతర ఉంటే బాగుండేదనుకుంటున్నారు కోస్గి పోలీసులు. శుక్రవారం నుంచి మూడు రోజులు జరిగే ఉత్సవాల్లో భాగంగా రంగుల రాట్నం, స్విమ్మింగ్, మిఠాయి, చిన్నపిల్లల వస్తువుల దుకాణాలు, మాంసం, కల్లు, మద్యం బెల్టు దుకాణాలు ఇలా అనేక రకాల దుకాణాలు జాతరలో ఉంటాయి. ఈ జాతరలో దుకాణం నడవాలంటే పోలీసుల లెక్క వారికి అప్పజెప్పాల్సిందే. లేదంటే మీ దుకాణం తీయాల్సిందే. నిబంధనల ప్రకారం ఆలయ కమిటీకి ఇవ్వాల్సిన రుసుము కంటే వీరికి ఇచ్చేది పదింతలు ఎక్కువే. దీంతో జాతరలోని చిరు వ్యాపారులు ఈ దౌర్జన్యం ఏంటని లబోదిబోమంటున్నారు. జాతర విధులకు వచ్చిన పోలీసులకు ఆలయ కమిటీ భోజనాలు ఏర్పాటు చేసినప్పటికీ పోలీసులు సుమారు రూ.రెండు లక్షల వరకు వసూలు చేసినట్లు గుసగుసలు వినిస్తున్నాయి. ఈ వసూళ్లకు స్థానిక ఉన్నతాధికారుల అనుమతి ఉందన్న చర్చ జోరుగా సాగుతోంది. రెక్కాడితే గాని డొక్కాడని చిరు వ్యాపారులపై ఇలా దౌర్జనం తగదని పలువురు చర్చించుకుంటున్నారు.

తెల్ల కందులు క్వింటాలుకు రూ.10,719

నారాయణపేట, మార్చి 2 : నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం జోరుగా ధాన్యం విక్రయాలు కొనసాగాయి. తెల్ల కందులు ఆరు క్వింటాళ్లు విక్రయానికి రాగా, క్వింటాలుకు ధర గరిష్ఠంగా రూ.10,719, కనిష్ఠంగా రూ.10,669 పలకింది. ఎర్ర కందులు 60 క్వింటాళ్లు విక్రయానికి రాగా, క్వింటాలుకు ధర గరిష్ఠంగా రూ.10,463, కనిష్ఠంగా రూ.6,800, రమారమి రూ.10,010, వేరు శనగలు 134 క్వింటాళ్లు రాగా, క్వింటాలుకు ధర గరిష్ఠంగా రూ.6,609, కనిష్ఠంగా రూ.4,385, రమారమి రూ.5,351, జొన్నలు 203 క్వింటాళ్లు రాగా, క్వింటాలుకు ధర గరిష్ఠంగా రూ.5,062, కనిష్ఠంగా రూ.3,411, రమారమిగా రూ.3,839, పెసర్లు క్వింటాలు రాగా గరిష్ఠ, కనిష్ఠంగా రూ.8,411, శనగలు 10 క్వింటాళ్లు రాగా, క్వింటాలుకు ధర గరిష్ఠ, కనిష్ఠంగా రూ.5,769, అలసుందలు 40 క్వింటాళ్లు రాగా, క్వింటాలుకు ధర గరిష్ఠంగా ధర రూ.8209, కనిష్ఠంగా రూ.8,116 పలికింది. అదే విధంగా చింతపండు 61 క్వింటాళ్లు విక్రయానికి రాగా, క్వింటాలుకు ధర గరిష్ఠంగా రూ.8,289, కనిష్ఠంగా రూ.3,859, రమారమిగా రూ.6,400, చింతపండు బోటు 16 క్వింటాళ్లు రాగా, క్వింటాలుకు ధర గరిష్ఠంగా రూ.1,725, కనిష్ఠంగా రూ.1,100 పలికింది.

దుద్దిళ్ల శ్రీపాద రావుకు ఘన నివాళి



దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్ర పటం వద్ద నివాళి అర్పిస్తున్న అదనపు ఎస్పీ, సిబ్బంది

నారాయణపేట, మార్చి 2 : నారాయణపేట ఎస్పీ కార్యాలయంలో శనివారం దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి సందర్భంగా అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రాష్ట్ర ప్రజలకు దుద్దిళ్ల చేసిన సేవలను అదనపు ఎస్పీ వివరించారు. సూపరింటెండెంట్ శంకర్‌లాల్, ఎస్ఐలు సునీత, శివశంకర్ పాల్గొన్నారు.

'రజకులకే పనులు అప్పగించడం హర్షణీయం'

నారాయణ పేట టౌన్, మార్చి 2: రాష్ట్రంలోని ప్రతీ శాఖలో బట్టలు ఉతికే పనిని కాంట్రాక్టర్లకు కాకుండా రజకులకు అప్పగించేలా ఆదేశాలు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ విశ్వకర్మ సంఘం నాయకులు సీఎం రేవంత్‌రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం పేట కాళమ్మ ఆలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బట్టలు ఉతికే పనిని కాంట్రాక్టర్లకు కాకుండా రజకులకు అప్పగించేలా ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఎంబీసీ కులాల్లో చేతి వృత్తుల్లో ఒక్కరైన విశ్వకర్మలను గుర్తించి ఉపాధి అవకాశాలు కల్పించాలని గ్రామాలు, పట్టణాల్లో జరిగే ప్రభుత్వ నిర్మాణ పనులను విశ్వకర్మలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో విశ్వకర్మ సంఘం నాయకులు మోహన్ రాజ్, బస్వరాజ్, నరేంద్ర, నవీన్, కార్తీక్, భీంశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుంటలను పరిశీలించిన అధికారులు



కుంట వద్ద మహిళా రైతుతో మాట్లాడుతున్న అధికారి

కోస్గి రూరల్, మార్చి 2 : మండలంలోని ముశ్రీఫా గ్రామ శివారులోని మొగిగళ్లకుంట, రేకులకుంట, మాసులోని కుంటలను ఇరిగేషన్ అధికారులు తనిఖీ చేశారు. శనివారం ఈ కుంటలను ఇరిగేషన్ డీఈ ఆనంద్‌కిషోర్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ కిషోర్ పరిశీలించారు. ఈ కుంటలు ఒకదానికి ఒకటి గొలుసు కట్టు కుంటలని ఈ కుంటలని ఆక్రమించుకున్నారని తెలిపారు. రేకులకుంట ఏకంగా కట్టను తెంచారని తెలిపారు. కట్టను తెంచి ఆక్రమించుకున్న వారికి నోటీసులు అందించి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఆక్రమన దారులైన రైతులకు త్వరలో కుంటలను ఖాళీ చేసి వెళ్లిపోవాలని కుంటలలో సాగుచేసుకోవద్దని తెలిపారు.

సైకిల్‌పై అయోధ్యకు



సైకిల్‌పై అయోధ్యకు వెళ్తున్న దీక్షిత్

మక్తల్, మార్చి 2 : కర్ణాటక రాష్ట్రంలోని ధర్మస్థళ్‌కు చెందిన దీక్షిత్ అనే యువకుడు అయోధ్యకు సైకిల్‌పై వెళ్తుండగా శనివారం మక్తల్ మండలం గుడిగండ్ల గ్రామంలో హిందూ పరివార్ నాయకులు సన్మానించారు. నాలుగు రోజులుగా సైకిల్‌పై అయోధ్యకు వెళ్తున్నారు. తన సైకిల్ యాత్రకు అనూహ్య స్పందన వచ్చిందన్నారు. కార్యక్రమంలో హిందూ పరివార్ నాయకులు ఈశ్వరయ్య, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాసులు, భరత్ సింహారెడ్డి పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు తప్పని సరి



గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి సబిత

దామరగిద్ద, మార్చి 2 : పశువులకు గాలికుంటు నివారణ టీకాలను తప్పని సరిగా వేయించాలని పశు వైద్యాధికారి సబిత అన్నారు. శనివారం మండలంలోని కానుకుర్తి, వత్తుగుండ్ల గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ పశువులు గాలికుంటు వ్యాధి బారిన పడకుండా ప్రభుత్వం సరఫరా చేస్తున్న టీకాలను వేయించాలన్నారు.

ఉపాధి హామీ పనులపై నిర్లక్ష్యం వీడాలి

» కలెక్టర్ కోయ శ్రీహర్ష

» ఉపాధి హామీ పనులపై సమీక్షా సమావేశం



మక్తల్ పరిషత్ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు, ఏపీవోల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

మక్తల్, మార్చి 2 : ఉపాధి హామీ పనులను పర్యవేక్షించకుండా నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరించారు. శనివారం మక్తల్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ ఉపాధి హామీ పనులపై పంచాయతీ కార్యదర్శులు, ఏపీవో, టీఏలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కూలీలకు ఇచ్చే డబ్బులు పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే చెల్లిస్తే కూలీల సంఖ్య పెరుగుతోందన్నారు. గ్రామాల వారీగా ఉపాధి పనులకు ఎంత మంది వస్తున్నారనే విషయాన్ని కూలీలను అడిగి తెలుసుకున్నారు. చాలా గ్రామాల్లో 50 నుంచి 70 మంది కూలీలు రాకపోవడానికి కారణం ఏంటని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. జాతరలు, పెళ్లిలు ఉండటం వల్ల కూలీలు పనులకు రావడం లేదని కలెక్టర్‌కు వివరించారు. ఈనెల నాలుగవ తేదీ నుంచి అన్ని గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచి, ఉపాధి పనులు నాణ్యతతో చేయించాలని కలెక్టర్ సూచించారు. కూలీ డబ్బులు పెండింగ్‌లో ఉంచకుండా సక్రమంగా చెల్లించాలన్నారు. ఎంత మంది వచ్చినా అంత మంది హాజరు నమోదు చేయాలన్నారు. గత వారం కంటే ఈ వారం కూలీల సంఖ్య పది శాతం పెంచాలన్నారు. ఉపాధి పథకం కింద గ్రామాల్లో సీసీ రోడ్లు ఏఏ గ్రామాల్లో వేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మక్తల్ మండలంలో 800 మస్టర్లు మిగిలి ఉన్నాయని తెలిపారు. ట్యాంకర్ల పేమెంట్‌ను పూర్తిగా చల్లించాలని ఆదేశించారు. ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యతోపాటు నాణ్యత పెంచాలని, పనితీరు మెరుగుపర్చకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఎంపీడీవో గోవిందరాజు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రం తనిఖీ

మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని శనివారం కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడి పరీక్ష కేంద్రం వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి బయటి వ్యక్తులు రాకూడదని, పరీక్ష కేంద్రంలో ఉన్న సిబ్బంది నీళ్లు, టీ తెచ్చేందుకు బయటకు వెళ్లరాదన్నారు. కళాశాలలో తరగతి గదులు పరిశీలించారు. మొదటి అంతస్తులో ఉన్న గదులను దేని కోసం ఉపయోగిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి నమూన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లను పరిశీలించారు. అక్కడే ఉన్న ఎన్నికల విభాగం గదిని పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం పట్టణంలోని మినీ ట్యాంక్‌బండ్ సర్వే నెం.400లో గల నాలు గెకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. భూమిలో కొంత భాగం శ్మశాన వాటికకు ఉందని సర్వేయర్ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సువర్ణరాజు, ఆర్ఐ విజయ్‌కుమార్, సర్వేయర్ బాల్‌రాజ్ పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

మరికల్ : పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం మండల కేంద్రలో గల మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల (కోటకొండ) పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా బోధన, డిజిటల్ తరగతులను పరిశీలించారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను సంసిద్ధం చేయాలని, వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ హబీబ్ ఉన్నిసాకు కలెక్టర్ సూచించారు. విద్యార్థుల వసతి సదుపాయలపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మొత్తం 444 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రస్తుతం ఉన్న మురుగుదొడ్లు సరిపోవడం లేదని, మరికొన్ని అదనంగా నిర్మించడంతో పాటు పాఠశాల చుట్టూ ప్రహరి నిర్మించాలని ప్రిన్సిపాల్ కలెక్టర్‌ను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు.

పని దినాలు సరిపోవడం లేదు

» ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డితో కూలీలు



కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

ధన్వాడ, మార్చి 2 : అమ్మ మేము ఎండలో కరువు పనికి వస్తున్నాం.. బాటిల్స్‌లో తెచ్చుకున్న నీళ్లు ఏ మాత్రం సరిపోవడం లేదు. కరువు పని వద్ద నీళ్లు ఏర్పాటు చేయించాలని కూలీలు ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డిని కోరారు. మండల కేంద్రమైన ధన్వాడలో శనివారం ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి చేనేత కార్మికులు, బీడీ కార్మికులు, వ్యవసాయ మహిళా కూలీలు, కరువు కూలీలతో ముచ్చటించి వారి సమస్యలు తెలుసుకున్నారు. వరి నాట్లు వేసే వ్యవసాయ కూలీల వద్దకు వెళ్లి మాట్లాడారు. నాట్లు ఎలా వేస్తారు.. ఎంత కూలీ పడుతుందని ఎమ్మెల్యే వారిని అడిగి తెలుసుకున్నారు. మహిళలు అందరు ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి హెల్త్ చెకప్ చేసుకోవాలని సూచించారు. వితంతు పింఛన్ కోసం దరఖస్తు చేసుకొని నాలుగు నెలలు అయినా ఇప్పటికీ పింఛన్ రావడంలేదని, మాకు పింఛన్ ఇప్పించాలని పలువురు మహిళలు ఎమ్మెల్యేను వేడుకున్నారు. ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నామంటూ పలువురు విన్నవించారు. గుట్టలో జరుగుతున్న కరువు పనులను ఎమ్మెల్యే పరిశీలించి, కూలీలతో మాట్లాడారు. తాగటానికి మంచి నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని, భూమి గట్టిగా ఉండటం వల్ల తవ్వడానికి ఇబ్బందిగా ఉందని, పారలు సైతం ఇవ్వడం లేదంటూ పలువురు కూలీలు ఎమ్మెల్యేతో వాపోయారు. కూలీ గిట్టుబాటు అవుతుందా అని ఎమ్మెల్యే అడగగా, ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదంటూ వాపోయారు. కూలీ డబ్బులు సైతం సరిగ్గా రావడం లేదన్నారు. ఉపాధి హామీ డబ్బులు కేంద్రం సరిగ్గా ఇవ్వకపోవడం వల్లే మీకు డబ్బులు సరైన సమయంలో రావడం లేదని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం సంబంధం లేదని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు.

పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ



మరికల్, కోస్గిలలో పల్స్ పోలియో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


నారాయణపేట వైద్యవిభాగం, మార్చి 2 : నారాయణపేట ఆర్డీవో కార్యాలయం వద్ద డీఎంహెచ్‌వో డాక్టర్ సౌభాగ్యలక్ష్మీ, డీఐవో డాక్టర్ శైలజ నేటి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారం భించారు. జిల్లా వ్యాప్తంగా ఐదేళ్లలోపు చిన్నారులు 59,036 మంది ఉన్నారని, వీరికి పోలియో చుక్కల మందును విధిగా తాపించి పోలియో రహిత సమాజం కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. వైద్యులు బాలాజీరావు, గోవిందరాజు, అశోక్ కుమార్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

● కోస్గి రూరల్ : పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ కిష్టమ్మ అన్నారు. శనివారం కోస్గి పట్టణంలోని శివాజీ కూడలి నుంచి రామాలయం వరకు వైద్య సిబ్బందితో పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆదివారం ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు.

● ధన్వాడ : ధన్వాడలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులచే పల్స్ పోలియో ర్యాలీ నిర్వహించారు. పురవీధుల గుం డా ర్యాలీ నిర్వహిస్తూ పోలియోను విజయవంతం చేయాలని కోరారు.

● మాగనూరు : మండలంలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాగనూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విరోజా కోరారు. శనివారం పల్స్ పోలియో కార్యక్రమంపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అనంతరం మాట్లాడుతూ మండలంలోని 0 - ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం నర్సింహులు, వైద్య సిబ్బంది అజయ్, ఏఎన్ఎం సుధ, ఆశ కార్యకర్తలు సరిత, రేణమ్మ పాల్గొన్నారు.

● మరికల్ : మండల కేంద్రంతో పాటు పూసల్‌పహాడు గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, అసుపత్రి సిబ్బంది పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పుట్టిన బిడ్డతో మొదలుకొని ఐదేళ్ల పిల్లల వరకు తప్పని సరిగా రెండు చుక్కలు వేయించాలన్నారు.



నేరడుగం శ్రీసిద్ధలింగేశ్వర విద్యాలయం, పంచలింగాల ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




ధన్వాడ శ్రీ సాయి సరస్వతి విద్యా మందిర్‌లో..

నారాయణపేట, మార్చి 2 : నారాయణపేట అశోక్‌నగర్ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌గా భరద్వాజ్, పీఏగా నందిని, డీఈవోగా మణికంఠ, ఎంఈవోగా ఆదిత్య, శైక్షణిక్ ప్రముఖ్‌గా కార్తీక్, హెచ్ఎంగా రాణితో మరికొందరు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం విజేతలకు పాఠశాల అధ్యక్షుడు కృష్ణారెడ్డి బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

● మక్తల్ : పట్టణంలోని ఎస్సీవాడ ప్రాథమిక పాఠశాలతో పాటు పంచలింగాల ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఎస్సీ వాడ పాఠశాలలో హెచ్ఎంగా బాలకృష్ణ, కలెక్టర్‌గా అఖిల్, డీఈవోగా అమృత, ఎంఈవోగా భవానీ, క్లస్టర్ జీహెచ్ఎంగా ఆంజనేయులు, మున్సిపల్ చైర్‌పర్సన్‌గా నవ్యశ్రీతో పాటు మరికొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో క్లస్టర్ జీహెచ్ఎం అనిల్ గౌడ్, ఎంఈవో వెంకటయ్య, ప్రధానోపాధ్యాయుడు గోపాల్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రవీందర్, వనజ, పంచలింగాలలో కాంప్లెక్స్ హెచ్ఎం రఘువీర్‌నామాజీ, హెచ్ఎం భీంరెడ్డి, ఉపాధ్యాయులు జైపాల్, రాజు పాల్గొన్నారు.

● ధన్వాడ : ధన్వాడ శ్రీ సాయి సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎంగా సాయివర్ధన్, కలెక్టర్‌గా జస్వంత్, డీఈవోగా జావేద్ రహెన్, తహసీల్దార్‌గా సాయి వరుణ్, పీఈటీలుగా అనిల్ కుమార్, రాకేష్, అటెండర్‌గా శ్రీహరి వ్యవహరించారు. కరస్పాండెంట్ నారాయణ, ప్రిన్సిపాల్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

● మాగనూరు : మండలంలోని నేరడుగం శ్రీసిద్ధలింగేశ్వర విద్యాలయంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు శనివారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా మమత, డీఈవోగా శ్రీనాథ్, ఎంఈవోగా పవన్, హెచ్ఎంగా సింధూజతో పాటు మరికొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి చక్కగా పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్ఎం స్వాతి, గంగాధర్ పాల్గొన్నారు.



పేట సరస్వతీ శిశు మందిర్, మక్తల్ దళితవాడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు

చిన్నారెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే



చిన్నారెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, మార్చి 2 : రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డిని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శనివారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్నందున వెనుకబడిందని, అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరారు.

వీధి దీపాలు ఏర్పాటు

నారాయణపేట, మార్చి 2 : పేట 20వ వార్డు శాతవాహన కాలనీలోని చిన్న పిల్లల ఆసుపత్రి దగ్గర రాత్రి సమయంలో చైన్ స్నాచింగ్ అవుతుండడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కాంగ్రెస్ నాయకుడు వెంకటేష్ సమస్యను పరిష్కరించాలని పుర అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో శనివారం వీధి దీపాలు ఏర్పాటు చేశారు.

దరఖాస్తు చేసుకోండి

నారాయణపేట వైద్యవిభాగం, మార్చి 2 : 2024-25 విద్యా సంవత్సరం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్‌లో ఒకటవ తరగతిలో ప్రవేశం కోసం అర్హులైన గిరిజన బాల బాలికలు ఈనెల 11వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలకు సంబంధిత కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

నారాయణపేట, మార్చి 2 : జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు శనివారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లిష్ పరీక్ష కొనసాగింది. మొత్తం 4,034 మంది విద్యార్థులకు గాను, 3,490 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 94 మంది గైర్హాజరయ్యారు. పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీఎస్, డిపార్ట్‌మెంట్ అధికారులు, కస్టోడియన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ పాల్గొన్నారు.

బీసీ గురుకులాల్లో బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ

నారాయణపేట, మార్చి 2 : మహత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలలో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి అన్నీ ఏర్పాట్లు చేసి, బ్యాక్ లాగ్ సెట్‌ను నేడు నిర్వహిస్తున్నట్లు డీఈవో అబ్దుల్ ఘనీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పది కేంద్రాల్లో 2,466 సీట్ల కోసం ఆదివారం ఉదయం 10 గంటల నుంచి పరీక్ష కొనసాగుతుందన్నారు.

గౌడ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

మాగనూరు, మార్చి 2 : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించే గౌడ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మాగనూరు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని మహబూబ్‌నగర్‌లోని భూత్పూరు రోడ్డులో గల ఏఎస్ గార్డెన్‌లో ఆదివారం పది గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు హజరవుతారని, మండలంలోని అన్ని గ్రామాల గౌడ సంఘం అధ్యక్షులు, సభ్యులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఏఎస్ఐ శ్రీదేవి

నారాయణపేట, మార్చి 2 : విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీటీం ఇన్‌చార్జి ఏఎస్ శ్రీదేవి అన్నారు. పేట లిటిల్ స్టార్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్‌మెంట్, ఫోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్, గృహహింస, షీటీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు తదితర అంశాలపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్స్, బస్‌స్టాప్‌లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే జిల్లా షీ టీం హెల్ప్‌లైన్‌కు లేదా డయల్ 100కు కాల్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు అరికట్టాలనే ఉద్దేశ్యంతో బాలికలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు. వేధింపులు, అఘాయిత్యాలు తదితర ఎలాంటి విషయాలు ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో టీ షీం పోలీసు బాల్‌రాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ శాఖ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

మక్తల్, మార్చి 2 : గృహ నిర్మాణ శాఖలో పనిచేసిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఆ శాఖ రాష్ట్ర నాయకులు కుమారస్వామి, ఎమ్మెల్యే వివేక్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. గత ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖను రద్దు చేయడంతో అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేసే గృహ నిర్మాణ ఉద్యోగులంతా నష్టపోయారన్నారు. ప్రభుత్వం వెంటనే అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేసిన గృహ నిర్మాణ ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరగా, సీఎం సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బాల్‌రాజ్, యదేశ్వర్, అల్లావుద్దీన్, వెంకట్రాములు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.